www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | శనివారం, అక్టోబర్10,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:215 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ఇండియా నా జీవితాన్నే మార్చేసింది

భారతదేశం తన జీవన దృక్పథాన్ని పూర్తిగా మార్చివేసిందని జపాన్‌కు చెందిన సోషల్ మీడియా క్రియేటర్ హికారు-సాన్ పేర్కొన్నారు. గత ఎనిమిది నెలలుగా ముంబైలో నివసిస్తున్న ఆమె, భారత్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని ఖండిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. మన దేశ సంస్కృతి, ప్రజలు, ఆహారాన్ని ప్రశంసిస్తూ తన అనుభవాలను ఆమె వివరించారు.ఇటీవల సోషల్ మీడియాలో భారత్‌ను ఒక పేద, అపరిశుభ్ర దేశంగా చిత్రీకరిస్తున్న కొన్ని వీడియోలను తాను చూశానని, అయితే అది ఎంతమాత్రం వాస్తవం కాదని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో స్పష్టం చేశారు. ప్రతి దేశానికీ బలాలు, బలహీనతలు ఉంటాయని, వ్యర్థాల సమస్య కేవలం భారత్‌కే పరిమితం కాలేదని, జపాన్‌లోనూ అపరిశుభ్రంగా ఉండే ప్రదేశాలు ఉంటాయని ఆమె గుర్తుచేశారు.కేవలం వ్యూస్ కోసమే కొందరు కంటెంట్ క్రియేటర్లు భారత్‌పై తప్పుడు అభిప్రాయం కలిగేలా వీడియోలు చేస్తున్నారని ఆమె విమర్శించారు.

జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా

పరిష్కారం

- 500 గజాల్లోపు ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ
- నెలరోజుల్లో దరఖాస్తుల పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

22 ఏపై సీఎం హామీలు ఒక్కొక్కటిగా అమలు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖా స్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రె వెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చి న 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు.ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరి శీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తా వులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉం టాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వె ల్లడించారు.సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏ ర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల స మస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 1 18, జీఓ 76లకు అనుగుణంగా



స్పష్టమైన మె మోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీ హెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సం స్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 2 2-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజి స్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.జీఓ 59 కింద ఉన్న అనేక సమస్యలు పరిష్కారానికి రావడం, ప్ర జలకు న్యాయం అందించడం ప్రభుత్వ ల క్ష్యంగా ఉంది. ఈ ప్రక్రియలో ప్రజల సహకారం అవసరం అని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజల సంక్షేమానికి దోహదపడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బీసీల రాజకీయ ఎదుగుదలకు

అండగా ఉంటాం

'మీ భూమి-మీ హక్కు' కింద రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ



- ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- రూ.166 కోట్లతో పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
- అధికారుల పనితీరుపై బహిరంగంగా సమీక్ష.. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశం
- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో శుక్రవారం ఆయన పర్యటించి, 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతు పొలంలో పంట గురించి ఆలోచించాలి గానీ, తన భూమి భద్రతపై ఆందోళన చెందకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.



ఢిల్లీలో కఠిన

ఆంక్షలు

- సీజేపీ నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో కఠిన ఆంక్షలు
- మెట్రో, రైళ్లను నిలిపివేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఈగను చంపడానికి సుత్తి వాడలేరంటూ కేంద్రానికి చురక
- ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలని సూచన

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తల ఎట్టిన నిరసనల నేపథ్యంలో మెట్రో, రైలు సర్వీసులపై విధించిన కఠిన ఆంక్షల పట్ల సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆ గ్రహం వ్యక్తం చేసింది. "ఈగను చం పడానికి సుత్తిని ఉపయోగించలేరు కదా" అ ంటూ ధర్మాసనం ప్రభుత్వాన్ని సూటిగా ప్ర శ్నించింది. నిరసనల సాకుతో ప్రజా ర వాణాను పూర్తిగా స్తంభింపజేయడం సరైన చర్య కాదని స్పష్టం చేస్తూ, ఈ ఆం క్షలను తక్షణమే పునఃసమీక్షించాలని ఆదేశించింది.సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శు క్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ, "అన్ని రైళ్లను రద్దు చేశారు, మెట్రో స్టేషన్లను మూసివేశారు. ఇది శాంతియుత నిరసన అయినప్పటికీ, ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితిని కల్పించారు.అసలు దేశంలో ఏం జరుగుతోంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, ప్రయాణికులు ఎదుర్కొంట ున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేసింది.

ఫలితాలు వచ్చినప్పుడే

ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమ ర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమా దకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా వస్తే రాజ్యాంగ సం స్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు.



విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి

- దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు
- పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 దర్శన టికెట్లు రద్దు

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాలొ ్గనున్నారు. అక్టోబర్ 14వ తేదీన ఆమె దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అ ధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్య ంత వైభవంగా జరగనున్నాయి.రా ష్ట్రపతితో పాటు, ముఖ్యమంత్రి చంద్రబా



బు కూడా అమ్మవారిని దర్శించుకోను న్నారు. అక్టోబర్ 16న మూలా నక్షత్రం రోజున ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమ ర్పించనున్నారు.

తెలుగు సాహితీ లోకంలో

విషాదం

- చారిత్రక నవలా చక్రవర్తి ముదిగొండ శివప్రసాద్ కన్నుమూత
- హైదరాబాద్‌లో గుండెపోటుతో 86 ఏళ్ల వయసులో అస్తమయం



హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)


ప్రముఖ చారిత్రక నవలా రచ యిత, 'చారిత్రక నవలా చక్రవ ర్తి'గా ఖ్యాతి గడించిన ముదిగొ ండ శివప్రసాద్ (86) కన్నుమూ శారు. గత ఆరు నెలలుగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆయ నకు గురువారం రాత్రి గుం డెపోటు రావడంతో హైదరాబా ద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆసుపత్రికి తరలించారు.

కొత్త ఓటర్ల నమోదుకు

భారీగా దరఖాస్తులు

ఓటర్ల తొలగింపు కోసం 24 వేలకు పైగా ఫారం-7 దరఖాస్తులు

- వివరాల సవరణ కోసం 5 లక్షలకు పైగా ఫారం-8 అప్లికేషన్లు
- హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే అత్యధిక దరఖాస్తులు
- విచారణకు హాజరుకాని ఓటర్లు.. జాబితాలో పేర్లు తగ్గే అవకాశం



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియ భారీ ఎ త్తున కొనసాగుతోంది. కొత్త ఓట ర్ల నమోదు, ఉన్న పేర్లలో సవం ణల కోసం లక్షలాదిగా దరఖా స్తులు వెల్లువెత్తాయి. అయితే, క్షేత్రస్థాయి విచారణకు అనేక మం ది ఓటర్లు హాజరు కాకపోవ డంతో తుది జాబితాలో ఓటర్ల స ంఖ్య గణనీయంగా తగ్గే అవకా శం కనిపిస్తోంది.ఎన్నికల సంఘ ం వర్గాల సమాచారం ప్రకారం.. కొత్త ఓటరుగా నమోదు కోసం ఫారం-6 కింద రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 దరఖాస్తులు అందా యి. వీటిలో ఇప్పటివరకు 51,8 21 దరఖాస్తులను పరిశీలించి అ ర్హులైన వారి పేర్లను జాబితాలో చేర్చారు. అత్యధికంగా హైదరా బాద్ జిల్లాలో 1,94,204, రంగారెడ్డిలో 74,375, మే డ్చల్-మల్కాజిగిరిలో 64,863 చొప్పున దరఖాస్తులు దాఖల య్యాయి. హైదరాబాద్‌లో 29, 226 పేర్లను, రంగారెడ్డిలో 6,2 06 పేర్లను కొత్తగా చేర్చా రు.మరోవైపు, ఓటరు జాబితాలో పేరు, చిరునామా, ఇతర వివరా ల సవరణలకు సంబంధించిన ఫారం-8 కింద ఏకంగా 5,05 ,159 దరఖాస్తులు రావడం గ మనార్హం.

సీప్లేన్‌పై కీలక ముందడుగు

- హైదరాబాద్-ప్రకాశం బ్యారేజీ మధ్య సీప్లేన్ సర్వీసుల ప్రతిపాదన
- సాధ్యసాధ్యాల పరిశీలనకు హుస్సేన్ సాగర్‌లో ఏఏఐ క్షేత్రస్థాయి తనిఖీలు

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా, పర్యాటక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఓ కీలక ముందడుగు ప డింది. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌ను, విజయవా డలోని ప్రకాశం బ్యారేజీని కలుపుతూ ప్రతిపాదించిన సీ



ప్లేన్ సర్వీసుల ఏర్పాటుకు సంబంధించి 'ఎయిర్‌పోర్ట్స్ అ థారిటీ ఆఫ్ ఇండియా' (ఏఏఐ) క్షేత్రస్థాయి పరిశీలన చే పట్టింది.

ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే వేడుకలు నిషేధం

- ట్యాంక్‌బండ్, చెరువులు, పార్కుల వద్ద కేక్ కటింగ్‌లు చేయొద్దని సూచన
- ట్యాంక్‌బండ్ ప్రమాదంలో చిన్నారి, ఆమె బంధువు మృతి

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

అర్ధరాత్రి వేళ రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిర్వ హిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరవాసులకు వి జ్ఞప్తి చేశారు. ట్యాంక్‌బండ్‌తో పాటు నగరంలోని ప్ర ధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధ రా



త్రి కేక్ కటింగ్‌లు చేయొద్దని స్పష్టం చేశారు.న రదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

జీవో 59కు గ్రీన్‌సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు.ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు.సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ,



హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.ఇప్పటికే పరిష్కరించబడిన కన్వేయన్స్ డీడ్స్ కేసులను కూడా పరిశీలించాలన్నారు. గతంలో జీవో 59 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వల్ల చిన్నచిన్న ఇండ్ల స్థలాలు, ఆస్తులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో జీవో 59 అమలులో అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి రావడంతో ఆ ప్రక్రియను నిలిపివేసినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన వారికి న్యాయం జరగాలని, గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. న్యాయస్థానాల్లో ఉన్న దరఖాస్తులపై కోర్టుల ఆదేశాలకు అనుగుణంగానే తుది నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సెక్షన్ 22-ఏ కింద భూములు, ఆస్తులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి వివరించారు.శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు పలు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనుమతులు కలిగిన ఇళ్లు, స్థలాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తులు, నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యల పరిష్కారంపైనా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 22ఏతో ముడిపడి ఉన్న 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జీవో118, జీవో 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలను జారీ చేశామని మంత్రి వివరించారు. సమావేశంలో రెవెన్యూ సెక్రటరీ డిఎస్ లోకేష్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమిషనర్, ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదుకు భారీగా దరఖాస్తులు..

మొదటి పేజీ తరువాయి

వీటిలో 2,27,721 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి వివరాలను నవీకరించారు. అదేవిధంగా ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపు కోసం ఫారం-7 కింద రాష్ట్రవ్యాప్తంగా 24,323 దరఖాస్తులు అందగా, వాటిలో 12,204 దరఖాస్తులపై చర్యలు తీసుకున్నారు.ఇదిలా ఉంటే.. ఆగస్టు 17న ప్రకటించిన ముసాయిదా జాబితా ఆధారంగా అధికారులు చేపట్టిన ఇంటింటి విచారణ ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ జిల్లాలో 12.54 లక్షల మందికి, రంగారెడ్డిలో 12.32 లక్షల మందికి, మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 14.06 లక్షల మందికి నోటీసులు జారీ చేశారు. అయితే, నోటీసులు అందుకున్న వారిలో చాలామంది విచారణకు హాజరు కావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో, సరైన స్పందన లేని వారి పేర్లను జాబితా నుంచి తొలగించే అవకాశం ఉంది. ఈ పరిణామాల కారణంగా, తుది ఓటర్ల జాబితాలో ఓటర్ల సంఖ్య ముసాయిదా జాబితా కంటే గణనీయంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.



బీసీల రాజకీయ ఎదుగుదలకు అండగా ఉంటాం





మొదటి పేజీ తరువాయి

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల విషయంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది, రైతులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "మీ భూమి మీదే, హక్కు మీదే, ఆ హక్కును కాపాడే బాధ్యత మాది. అందుకే పాత పాస్‌బుక్‌లపై నాయకుల బొమ్మలు తొలగించి, ప్రభుత్వ రాజముద్రతో గ్యారెంటీ ఇస్తున్నాం" అని అన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా 16.48 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించామని, ప్రకాశం జిల్లాలోనే 3,304 ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి 7,980 కుటుంబాల ఆశలను నిజం చేశామని తెలిపారు. గర్భకండ్రిగ వంటి ఏళ్లనాటి భూములకు సైతం విముక్తి కల్పించామన్నారు. భూ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరిచామని, రైతులు తమ ఇంటి నుంచే తమ భూమి వివరాలను ఫోన్‌లో చూసుకోవచ్చని చెప్పారు. ప్రతి నెలా 9వ తేదీన ఈ కార్యక్రమ పురోగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

ప్రాజెక్టులకు శంకుస్థాపన.. అభివృద్ధికి బాటలు

ఈ పర్యటనలో భాగంగా, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి, పాలేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లోని 30,000 మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను నీళ్లు విడుదల చేశాకే జాతికి అంకితం చేశామని, ఫేజ్-2ను కూడా పూర్తి చేసి ఏటా నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో రూ.36 వేల కోట్లతో 35 ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టును వేగంగా పూర్తి చేస్తున్నామని, బీపీసీఎల్ రూ.50 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దోనకొండను కీలక పారిశ్రామిక టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

వేదికపైనే 'పబ్లిక్ ఆడిట్'.. అధికారులకు చురకలు

ఈ సభలో అందరి దృష్టినీ ఆకర్షించిన ప్రధాన ఘట్టం.. చంద్రబాబు వేదికపైనే నిర్వహించిన 'పబ్లిక్ ఆడిట్'. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను వేదికపైకి పిలిచి, ప్రజా స్పందన ఆధారంగా రూపొందించిన పనితీరు గణాంకాలను (పెర్ఫార్మెన్స్ డేటా) చదివి వినిపించారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం ఏయే అంశాల్లో వెనుకబడి ఉందో అంకెలతో సహా వివరించారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా (-7.93%), రవాణా శాఖ పన్నులు (-7.32%), రీ-సర్వే (-7.53%), అంగన్‌వాడీ సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటి అంశాల్లో ప్రతికూల పనితీరుపై అధికారులను నేరుగా ప్రశ్నించారు. "మీరు సరిగా పనిచేయకపోతే ప్రజలు నన్ను నిందిస్తారు. మీవల్ల నేను మాట పడాలా? పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అదే సమయంలో గృహ నిర్మాణం (హౌసింగ్), ఇసుక సరఫరా, మత్స్యకార భరోసా వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన అధికారులను అభినందించారు.

నాలుక చెప్పిందని కాకుండా, మంచి ఆహారం తీసుకోవాలి

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆరోగ్యమే అసలైన సంపద అని, తాను రోజూ మూడు కోడిగుడ్లలోని తెల్లసొనతో చేసిన ఆమ్లెట్ తింటానని, అదే తన ఆరోగ్య రహస్యమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ వంటగదినే ఔషధశాలగా మార్చుకోవాలని, నాలుక చెప్పిందని కాకుండా శరీరానికి ఏది మంచిదో అదే తినాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, సరైన సమయంలో మందులు వేసుకునేలా గుర్తుచేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమం, రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు

ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ వేగంతో పనిచేస్తోందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి త్రిబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని మరింత వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ వంటివి విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, తాము 34 శాతానికి పెంచితే, ప్రత్యర్థులు కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా, పార్టీపరంగా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చి వారి రాజకీయ ఎదుగుదలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

నేను నీతిమంతుడిగా ఉంటే సరిపోదు

నీతివంతమైన రాజకీయాలు చేయడమే తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "నేను నీతివంతుడిగా ఉంటే సరిపోదు, నా కింద పనిచేసే అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కూడా అవినీతికి దూరంగా ఉండాలి. చిత్రగుప్తుడిలా అందరి ఖాతాలను రాసుకుంటున్నాను. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగితే ఎవరికీ తెలియదనుకోవడం భ్రమ. నేను 360 డిగ్రీల కోణంలో అందరినీ గమనిస్తున్నాను" అని హెచ్చరించారు. ప్రజాసేవకుడిగా ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని, దేశభక్తిని, రాష్ట్రంపై అభిమానాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని కోరారు. అంతిమంగా, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

ఢిల్లీలో కఠిన ఆంక్షలు



మొదటి పేజీ తరువాయి

సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ, "అన్ని రైళ్లను రద్దు చేశారు, మెట్రో స్టేషన్లను మూసివేశారు. ఇది శాంతియుత నిరసన అయినప్పటికీ, ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితిని కల్పించారు. అసలు దేశంలో ఏం జరుగుతోంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేసింది. "యువకులు, వృద్ధులు నిత్యం ప్రయాణిస్తుంటారు. గుర్గావ్, నోయిడా వంటి ప్రాంతాల నుంచి వేలాది మంది జీవనోపాధి కోసం ఢిల్లీకి వస్తుంటారు. అందరికీ సొంత వాహనాలు ఉండవు కాబట్టి, వారి ప్రయోజనాల గురించి ఆలోచించాలి" అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. నియంత్రణకు, పూర్తిగా నిలిపివేయడానికి మధ్య వ్యత్యాసం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది.భద్రతా చర్యలు తీసుకునే హక్కు అధికారులకు ఉన్నప్పటికీ, దాని కోసం ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేయడం తగదని స్పష్టం చేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ, గత జులైలో జరిగిన సీజేపీ నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రస్తావించారు. అయితే, ప్రభుత్వంతో చర్చించి తగిన రీతిలో చర్యలు తీసుకుంటామని ఆయన కోర్టుకు హామీ ఇచ్చారు.శనివారం జరగనున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను మూసివేయడంతో పాటు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, సుప్రీంకోర్టు జోక్యంతో మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని తగ్గించవచ్చని, కానీ సేవలను పూర్తిగా నిలిపివేయవద్దని ఆదేశించింది. రహదారుల మూసివేత నిర్ణయాన్ని కూడా పునఃసమీక్షించాలని సూచించింది.

విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రపతితో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అమ్మవారిని దర్శించుకోనున్నారు. అక్టోబర్ 16న మూలా నక్షత్రం రోజున ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సుమారు 20 లక్షల నుంచి 25 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ దర్శన టికెట్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్సవాలు జరిగే పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 ధర గల దర్శన టికెట్లను పూర్తిగా రద్దు చేసింది. కేవలం ఉచిత దర్శనంతో పాటు, త్వరితగతిన దర్శనం కోరుకునే వారి కోసం రూ.1000 ప్రత్యేక శీఘ్రదర్శనం టికెట్‌ను మాత్రమే అందుబాటులో ఉంచింది. ఈ టికెట్లను 'మన మిత్ర' వాట్సాప్ సేవ ద్వారా పొందవచ్చని అధికారులు తెలిపారు.

ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

తెలుగు సాహితీ లోకంలో విషాదం



మొదటి పేజీ తరువాయి

ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసిన ముదిగొండ 80కి పైగా చారిత్రక, సాహిత్య గ్రంథాలు రచించిన ఘనత నేడు అంబర్‌పేట శ్మశానవాటికలో అంత్యక్రియలు

1940 డిసెంబర్ 23న ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో జన్మించిన శివప్రసాద్, హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు విభాగంలో ఆచార్యులుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. తన సుదీర్ఘ సాహిత్య ప్రస్థానంలో ఆయన 80కి పైగా గ్రంథాలను రచించగా, వాటిలో 20కి పైగా చారిత్రక నవలలు ఉన్నాయి. కాకతీయ కళాదర్శనం, తంజావూరు విజయం, రెసిడెన్సీ, శ్రీలేఖ, ఆవాహన వంటి రచనలు తెలుగు సాహిత్యంలో విశేష ఆదరణ పొందాయి. భారత చరిత్రను, సంస్కృతిని తన రచనల ద్వారా సామాన్య పాఠకులకు చేరువ చేయడంలో ఆయన విశేష కృషి చేశారు.ఆయనకు కుమారుడు ఇందుశేఖర్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య కొన్నేళ్ల క్రితమే మరణించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు శివం రోడ్డులోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో గల ఆయన నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమై, అంబర్‌పేట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ముదిగొండ శివప్రసాద్ మరణం తెలుగు చారిత్రక సాహిత్య రంగానికి తీరని లోటని పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

దసరా పండుగ సందడి..

కిక్కిరిసిన ఎంజీబీఎస్, జేబీఎస్



దసరా సెలవులతో హైదరాబాద్ బస్టాండ్లలో పెరిగిన ప్రయాణికుల రద్దీ

రాష్ట్రవ్యాప్తంగా 7,000 ప్రత్యేక బస్సులను నడుపుతున్న టీజీఎస్ఆర్టీసీ

ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలపై 50 శాతం అదనం

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం యథాతథం

ప్రయాణికుల కోసం ప్రధాన టెర్మినళ్లలో అదనపు సౌకర్యాల ఏర్పాటు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

దసరా పండుగ సెలవులు ప్రారంభం కావడంతో హైదరాబాద్‌లోని ప్రధాన బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. తెలంగాణలో పాఠశాలలకు శనివారం నుంచి దసరా సెలవులు ప్రకటించడంతో, శుక్రవారం సాయంత్రం నుంచే సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. నగరంలోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. కుటుంబ సభ్యులు, విద్యార్థులతో బస్టాండ్ల ప్రాంగణాలన్నీ సందడిగా మారాయి.పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికుల సౌకర్యార్థం అక్టోబర్ 18వ తేదీ వరకు మొత్తం 7,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక సర్వీసుల్లో అత్యధికంగా కరీంనగర్ జోన్ నుంచి 3,533 బస్సులు నడుస్తుండగా, హైదరాబాద్ జోన్ నుంచి 2,155, గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 బస్సులు అందుబాటులో ఉన్నాయి. నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ఉప్పల్, ఆరాంఘర్, ఎల్బీ నగర్ క్రాస్‌రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి వంటి కీలక ప్రాంతాల నుంచి కూడా ఈ ప్రత్యేక సర్వీసులు నడుస్తున్నాయి.అయితే, ఈ ప్రత్యేక బస్సు సర్వీసుల్లో ఛార్జీలను 1.5 రెట్లు (50 శాతం అదనంగా) పెంచినట్లు టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే అక్టోబర్ 9, 10, 16, 17 తేదీలతో పాటు, తిరుగు ప్రయాణ రద్దీ ఉండే అక్టోబర్ 25, 26 తేదీల్లో ఈ పెంచిన ఛార్జీలు వర్తిస్తాయి. సాధారణ బస్సు సర్వీసుల్లో ఛార్జీలలో ఎలాంటి మార్పు లేదని, 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన బస్టాండ్లలో తాత్కాలిక షెల్టర్లు, తాగునీటి సౌకర్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, మొబైల్ టాయిలెట్లను ఆర్టీసీ ఏర్పాటు చేసింది. సెలవుల అనంతరం తిరుగు ప్రయాణ రద్దీని కూడా దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాల్లో అవసరాన్ని బట్టి అదనపు బస్సులను నడుపుతామని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రూ.100 కోట్ల ఆస్తులు.. అసిస్టెంట్ మేనేజర్ అవినీతి బాగోతం బట్టబయలు

మహబూబాబాద్ పౌరసరఫరాల శాఖ అధికారి ఇళ్లపై ఏసీబీ దాడులు

అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు అక్రమాస్తుల గుర్తింపు

మార్కెట్ విలువ ప్రకారం రూ.100 కోట్లకు పైగా ఆస్తులు

రికార్డుల్లో రూ.9.41 కోట్లుగా చూపిన అధికారులు

బినామీల పేర్లతో భారీగా భూములు, భవనాలు, రైస్ మిల్లు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

పౌరసరఫరాల శాఖలో ఓ అవినీతి తిమింగలం ఏసీబీ అధికారులకు చిక్కింది. అసిస్టెంట్ మేనేజర్ స్థాయిలో ఉండి, జిల్లా ఇన్‌చార్జి మేనేజర్‌గా పనిచేస్తున్న ఓ అధికారి ఏకంగా రూ. 100 కోట్ల విలువైన అక్రమాస్తులు కూడబెట్టడం సంచలనం సృష్టిస్తోంది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలతో ఏసీబీ అధికారులు శుక్రవారం ఏకకాలంలో ఏడు చోట్ల దాడులు నిర్వహించి భారీగా ఆస్తులను గుర్తించారు.మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ ఇన్‌చార్జి మేనేజర్‌గా పనిచేస్తున్న వాసంశెట్టి నరసింహారావు నివాసం, కార్యాలయంతో పాటు బంధువులు, బినామీల ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఈ దాడుల్లో గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వ రికార్డుల ప్రకారం వీటి డాక్యుమెంట్ విలువ రూ. 9.41 కోట్లుగా ఉందని ఏసీబీ డీజీ చారుసిన్హా తెలిపారు.నరసింహారావు, ఆయన బంధువులు, బినామీల పేర్ల మీద ఖమ్మం, హైదరాబాద్‌లలో బహుళ అంతస్తుల భవనాలు, ఖాళీ స్థలాలు ఉన్నట్టు గుర్తించారు. సూర్యాపేట, నిజామాబాద్ జిల్లాల్లో వందల ఎకరాల వ్యవసాయ భూములను కొనుగోలు చేసినట్టు ఆధారాలు లభించాయి. నిజామాబాద్ జిల్లా సిరికొండలో రూ. 76 లక్షల డాక్యుమెంట్ విలువ ఉన్న భూమికి, అగ్రిమెంట్‌లో ఏకంగా రూ. 6.54 కోట్లుగా చూపడం గమనార్హం.

ఆర్టీఎఫ్ఎంఎస్ లో 100% పూర్తి చేసుకున్న

తొలి సర్కిల్‌గా కరీంనగర్

82 సబ్‌స్టేషన్లతో స్కాడా అనుసంధానం..

వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాకు ఆధునిక సాంకేతికత వినియోగం..

టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి..

హైదరాబాద్, అక్టోబర్ 9(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలోనే రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్‌సిస్టం(ఆర్టీఎఫ్ఎంఎస్)లో పూర్తి చేసిన తొలి సర్కిల్ గా టిజిఎన్పీడీసీఎల్ పరిధిలోని కరీంనగర్ నిలిచిందని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఆర్టీఎఫ్ఎంఎస్)ను విస్తృత స్థాయిలో అమలు చేస్తూ, కరీంనగర్ సర్కిల్ పరిధిలోని 100 శాతం సబ్‌స్టేషన్లను స్కాడాతో అనుసంధానం పూర్తి అయ్యిందని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరచడం, అంతరాయాలను తగ్గించడం, సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడం, ఫీడర్ల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించడం ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ సంస్థ లక్ష్యమని చెప్పారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నట్లు స్పష్టం చేశారు. రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఆర్ టీ ఎఫ్ ఎం ఎస్)లో కరీంనగర్ సర్కిల్ పరిధిలో 82 సబ్‌స్టేషన్లను స్కాడా తో అనుసంధానం పూర్తి అయ్యిందని పేర్కొన్నారు.ఇటీవల ఖమ్మం జిల్లా మధిర లో ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్ సహకారంతో ఈ ఆధునిక సాంకేతిక వ్యవస్థను మరింత విస్తృతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఇప్పటి వరకు 1005 సబ్ స్టేషన్లు పూర్తి..

టిజిఎన్పీడీసీఎల్ పరిధిలో ఇప్పటి వరకు 1005 సబ్ స్టేషన్లు పూర్తి అయ్యాయని త్వరలో హనుమకొండ, ఖమ్మం , కొమరంభీం ఆసిఫాబాద్ లో 100 శాతం సబ్‌స్టేషన్లను స్కాడాతో అనుసంధానం పూర్తి అవుతుందని సీఎండీ వరుణ్ రెడ్డి తెలిపారు. రాబోయే రెండు నెలల్లో మిగతా 419 సబ్ స్టేషన్లు పూర్తి చేస్తామన్నారు. ఆర్టీఎఫ్ఎంఎస్ ద్వారా విద్యుత్ ఫీడర్ల పనితీరును రియల్‌టైమ్‌లో పర్యవేక్షించడంతో పాటు విద్యుత్ అంతరాయాలు, ఓవర్‌లోడ్, వోల్టేజ్ హెచ్చుతగ్గులు తదితర సమస్యలను తక్షణమే గుర్తించి, సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయవచ్చని తెలిపారు.విద్యుత్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే దిశగా టీజీఎన్పీడీసీఎల్ ముందుకు సాగుతోందని చెప్పారు. రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ విజవపంతం కావడం పై సంతోషం వ్యక్తం చేస్తూ ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్క ఇంజనీర్ కు అభినందనలు తెలియజేశారు.

స్కాడా కంట్రోల్ రూమ్ నుంచే విద్యుత్ సరఫరా పర్యవేక్షణ..

రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్‌సిస్టం(ఆర్టీఎఫ్ఎంఎస్) అందుబాటులోకి రావడంతో స్కాడా కంట్రోల్ రూమ్ నుంచే విద్యుత్ సరఫరా పరిస్థితిని రియల్‌టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. ఫీడర్‌లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే రియల్‌టైమ్ అలర్ట్‌లు అందుబాటులోకి వస్తాయి. ఫీడర్లపై ఓవర్‌లోడ్ ఏర్పడినప్పుడు తక్షణ హెచ్చరికలు వస్తాయి.విద్యుత్ వినియోగం, వోల్టేజ్ స్థాయిలు, లోడ్ తదితర వివరాలను రియల్‌టైమ్‌లో సేకరించి విశ్లేషించే అవకాశం ఉంటుంది. విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం సులభం అవుతుంది. క్షేత్రస్థాయి సిబ్బంది స్పందన వేగాన్ని పెంచి, విద్యుత్ అంతరాయ సమయాన్ని తగ్గించే వీలు ఉంటుంది. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయవచ్చు.

జమాత్ ఆదేశిస్తే పోటీకి సిద్ధం: అక్బరుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్:(సామాన్యుడి అస్త్రం)

ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీమరోసారి తన వ్యాఖ్యలతో రాజకీయంగా చర్చకు తెరలేపారు. తన కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగొద్దని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో జమాత్ ఆదేశిస్తే చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమని పేర్కొన్నారు. ఎన్నికల్లో తాను నిజాయితీతోనే విజయం సాధించానని అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించారు. తన రాజకీయ ప్రస్థానంలో నిజాయితీకి ప్రాధాన్యమిచ్చానని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, తన కుమార్తె వివాహానికి ముందే అనాథ పిల్లల ఖాతాల్లో రూ.2 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ అంశాలతో పాటు సామాజిక సేవకు సంబంధించిన విషయాన్ని కూడా తెరపైకి తీసుకొచ్చాయి. కుటుంబాన్ని రాజకీయ చర్చలకు దూరంగా ఉంచాలన్న అభిప్రాయం, జమాత్ నిర్ణయిస్తే చాంద్రాయణగుట్ట నుంచి పోటీ చేస్తానన్న ప్రకటన ప్రస్తుతం ఆయన వ్యాఖ్యల్లో ప్రధాన అంశాలుగా నిలిచాయి.



తెలంగాణ ఆడపడుచులకు సీఎం రేవంత్ బతుకమ్మ శుభాకాంక్షలు



ప్రకృతి ఆరాధనకు, ఐక్యతకు బతుకమ్మ ప్రతీక అన్న సీఎం

ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతుందన్న ముఖ్యమంత్రి

బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా రాష్ట్ర మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నుంచి ప్రారంభం కానున్న ఈ తొమ్మిది రోజుల పూల ఉత్సవాలను మహిళలందరూ ఆనందోత్సాహాల మధ్య, సంప్రదాయ పాటలు, నృత్యాలతో ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక సందేశాన్ని విడుదల చేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ విశిష్ట సంస్కృతికి అద్దం పడుతుందని, ప్రకృతిని ఆరాధించే అత్యంత గొప్ప సంప్రదాయమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను పూజించడం తెలంగాణ జీవన విధానంలో ఒక భాగమని ఆయన పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు సాగే ఈ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సామూహిక జీవన సౌందర్యాన్ని చాటిచెబుతాయని ఆయన కొనియాడారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తమ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ పండుగ నేడు తెలంగాణ ప్రజల జీవనశైలిలో ఒక అంతర్భాగంగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు.

యువత భవితకు బాటలు

నైపుణ్యాలు పెంచుకోండి..
ప్రజా ప్రభుత్వంలో 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
మంత్రి శ్రీధర్‌బాబు
భూపాలపల్లిలో మెగా జాబ్‌మేళా

హైదరాబాద్, అక్టోబర్ 9(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్ప డ్డాక 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని, యువత భవితకు ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తున్నదని ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది.మంత్రి శ్రీధర్‌బాబు హాజరై వివిధ కంపెనీల ప్రతినిధులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జాబ్ మేళా ప్రారంభమైన రెండు గంటల్లోనే 600 మందికి పైగా యువత ప్రాథమికంగా ఎంపికైనట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రారంభంలో రూ.10 వేల నుండి రూ.20 వేల వేతనంతో ఉద్యోగంలో చేరినా, అనుభ వం, నైపుణ్యాలు పెంచుకుంటే రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు వేతనం పొందే అవకాశాలుంటాయని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి యువత అందుబా టులో ఉన్న ఉద్యోగావకాశాలను సద్వినియో గం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవతో, టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 142కు పైగా కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసినట్లు తెలిపారు. యువత ఉద్యోగాల కోసం ప్రాం తీయ పరిమితులు విధించుకోకుండా అవకాశాలు వచ్చిన చోట వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు.ఎమ్మె ల్యే గండ్ర మాట్లాడుతూ.. భూపాలపల్లి నిరుద్యోగ యువతకు మెగా జాబ్మేళా మంచి అవకాశమని, దీని ద్వారా సుమారు 10 వేల నుంచి 12 వేల వరకు ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, టాస్క్ సీఈఓ ప్రదీప్‌రెడ్డి, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కమిషనర్ ఉదయ్ పాల్గొన్నారు.



70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం..



అర్హతలతో పాటు నైపుణ్యాలు ఉన్నప్పుడే మెరుగైన ఉద్యోగాలు, పదోన్నతులు సాధ్యమవుతాయని, కంపెనీల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి మరింత మందికి ఉపాధి కల్పించేలా ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసినట్లు మంత్రి వివరించారు. గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర విద్యార్హతలు కలిగిన యువత ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు సాధించేలా జాబ్‌మేళాలు దోహదపడతాయని తెలిపారు.జాబ్‌మేళా ప్రారంభమైన రెండు గంటల్లోనే 600 మందికి పైగా యువత ప్రాథమికంగా ఎంపికైనట్లు మంత్రి వెల్లడించారు. కొన్ని కంపెనీలు ఒక్కొక్కటి 100 నుంచి 400 మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపినట్లు తెలిపారు.భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి, పట్టణంలో రోడ్ల విస్తరణ, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి ద్వారా స్థానికంగా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

సింగరేణి సంస్థ సహకారంతో శిక్షణ కేంద్రం..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. భూపాలపల్లి నిరుద్యోగ యువతకు మెగా జాబ్‌మేళా గొప్ప అవకాశమన్నారు. సుమారు 10 వేల నుంచి 12 వేల వరకు ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టాస్క్ ద్వారా జిల్లాలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. సింగరేణి సంస్థ సహకారంతో శిక్షణ కేంద్రానికి విశాలమైన హాలు, ఏసీ వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గాంధీనగర్ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. గత సంవత్సరం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 2700 మందికి ఉద్యోగ అవకాశాలు. కల్పించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాకు 142కు పైగా కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. స్థానికంగానే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున యువత తమ అర్హతలకు తగిన ఉద్యోగాలు సాధించాలని సూచించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పత్రాలు అందజేశారు భూపాల్ పల్లి జిల్లా కేంద్రాలు జాబ్ మేళా నిర్వాహనలు విశేష కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంకీర్త్, టాస్క్ సీఈఓ ప్రదీప్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్ నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పదవి ఈసీ బాధ్యత కాదు!



అనుకూలమైతే ప్రజాస్వామ్యం.. లేకుంటే దుష్ప్రచారమా?
వ్యవస్థలను శాసించాలనుకోవడం చట్ట విరుద్ధం
రాజ్యాంగ సంస్థలు మీ జేబు సంస్థలు కావు
ప్రజల తీర్పును గౌరవించాలి
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 9(సామాన్యుడి అస్త్రం)

రాహుల్‌గాంధీవ్యవహారశైలి చూస్తుంటే వింత, విచిత్రమైన, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి(విమర్శించారు. రాజ్యాంగ, ప్రభుత్వ వ్యవస్థలు వారికి అనుకూలంగా వ్యవహరించినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైనవని ప్రశంసించడం.. లేకుంటే అదే వ్యవస్థలపై దుష్ప్రచారం చేయడం రాహుల్‌కు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు.ఎన్నికల సంఘం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), న్యాయవ్యవస్థ, పార్లమెంట్ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించలేదనే అక్కసుతో ఆయా సంస్థలపై విష ప్రచారం చేయడం, ప్రజల్లో విశ్వసనీయతను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధికోసం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు.పదేపదే అబద్ధాలను ప్రచారం చేయడం, ఆందోళనలకు దిగడం, యువతను రెచ్చగొట్టడం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం రాహుల్ రాజకీయ కుట్రేనని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒక ప్రకటనను విడుదల చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వారిపైన నిరసనల ద్వారా ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నించడం, అవమానించడం, బెదిరించడం, అసభ్య పదజాలంతో దూషించడం ఒక పథకం ప్రకారం సాగుతున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలను యావత్ దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రధాని పదవి ఈసీ బాధ్యత కాదు!

రాహుల్‌గాంధీని దేశ ప్రజలు విశ్వసించడం లేదని, ప్రజలు ఆయనను అనేక ఎన్నికల్లో తిరస్కరించారని, అది ఎన్నికల సంఘం తప్పు కా దని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించి మిమ్మల్ని ప్రధానమంత్రిని చేయడమో, లేక కాంగ్రెస్‌ను కానీ, బీజేపీని కానీ మరే ఇతర పార్టీనైనా గెలిపించడమో ఎన్నికల సంఘం బాధ్యత కాదు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడం వరకే ఎన్నికల సంఘం బాధ్యత(ప్రజల్లో విశ్వసనీయతను సంపాదించుకోవడం, ప్రజల మద్దతు కూడగట్టి ఓట్లు పొందడం మీ బాధ్యత. కానీ ఆ విషయంలో మీరు పూర్తిగా విఫలమవుతున్నారు' అని పేర్కొన్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పులు తమకు అనుకూలంగా లేనప్పుడు వాటిని తప్పుపట్టడం రాహుల్‌గాంధీకి అలవాటుగా మారిందన్నారు. బాధ్యతాయుతమైన కీలకమైన ప్రతిపక్ష నేత స్థానాన్ని తప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం దిగజార్చుతున్నారని, అగౌరవ పరుస్తున్నారని పేర్కొన్నారు.భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ కుప్పకూలి పోయిందంటూ విదేశీ గడ్డపై ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, మీ కుటుంబం పాలించే రాజరిక వ్యవస్థ కాదన్నారు. మీ రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా నిర్ణయాలు ఇవ్వడానికి రాజ్యాంగ సంస్థలు మీ జేబు సంస్థలు కావు, అధికారులు మీ వ్యక్తిగత సేవకులు కారు అనే విషయాన్ని అర్థం చేసుకోవాలని హితవు పలికారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. ఉద్యాన పంటలపై తెలంగాణ ఫోకస్



10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం..
కోకో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

హైదరాబాద్: (సామాన్యుడి అస్త్రం)

ఎల్‌నినో ప్రభావ(పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు(అధికారులకు సూచించారు. శుక్రవారం సచివాలయంలో ఉద్యాన శాఖ, ఆయిల్ ఫెడ్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలో ఉద్యాన పంటల() సాగు విస్తీర్ణం పెరగడంపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కూరగాయల ఉత్పత్తిని పెంచి, తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్

రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు)కు అనుకూలంగా ఉన్న భూములను వినియోగించుకుని కనీసం 10 లక్షల ఎకరాల్లో ఈ పంట సాగయ్యేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి తెలిపారు. ఏటా రెండు లక్షల ఎకరాల్లో సాగు చేపట్టే లక్ష్యంతో అధికారులు, కంపెనీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కోకో రైతులకు కొనుగోలు కేంద్రాలు

ఆయిల్ పామ్ తోటల్లో అంతరపంటగా కోకో సాగును విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తుమ్మల సూచించారు. తొలిదశలో అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లో కోకో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

యాంత్రీకరణ, నియామకాలపై ఆదేశాలు

వ్యవసాయ, ఉద్యాన శాఖల్లో అమలవుతున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ఏకీకృత నోడల్ ఏజెన్సీ ద్వారా అమలు చేయాలని మంత్రి సూచించారు. ఆయిల్ ఫెడ్‌లో ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి, నియామకాలకు సంబంధించిన చర్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్, ఉద్యాన శాఖ, ఆయిల్ ఫెడ్ ఎండీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

'గ్లోబల్ కాన్ఫిడెన్స్ సెంటర్'గా హైదరాబాద్



ప్రపంచ స్థాయి సమస్యలకు పరిష్కారాలు కనుగొనే 'ఎకో సిస్టమ్' గ్లోబల్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్
'బ్యాక్ బేస్' డెవలెప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్టోబర్ 9(సామాన్యుడి అస్త్రం)

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(గమ్యస్థానంగానే కాకుండా... హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి సమస్యలకు పరిష్కారాలు కనుగొనే 'గ్లోబల్ కాన్ఫిడెన్స్ సెంటర్'గా తీర్చిదాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్ అవసరాలు, సవాళ్లు, భవిష్యత్ సాంకేతిక మార్పులకు అనుగుణంగా దిగ్గజ కంపెనీలను ఆకర్షించే కాంప్రహెన్సివ్ ఎకోసిస్టంను రాష్ట్రంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.హైటెక్ సిటీలో 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నెదర్లాండ్స్ గ్లోబల్ ఫిన్‌టెక్ దిగ్గజం 'బ్యాక్ బేస్' డెవలెప్‌మెంట్ సెంటర్‌ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అనతికాలంలోనే టెక్నాలజీ, డిజిటల్ బ్యాంకింగ్, ఫిన్ టెక్ రంగాల్లో హైదరాబాద్‌ను గ్లోబల్ కంపెనీలకు ఒక ప్రముఖ గమ్యస్థానంగా తీర్చిదిద్దామన్నారు. బ్యాక్ బేస్ లాంటి దిగ్గజ కంపెనీల విస్తరణే ఇందుకు నిదర్శనమన్నారు.కేవలం పెట్టుబడులను ఆకర్షించడం, పెద్ద కంపెనీలను రప్పించడమే కాకుండా... డిజిటల్ బ్యాంకింగ్ సొల్యూషన్స్, సాఫ్ట్ వేర్ ఇంజినీరింగ్ అండ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి రంగాల్లో ఉపాధి అవకాశాలను దక్కించుకునేలా తెలంగాణ యువతను సంసిద్ధం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు.

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై చంద్రబాబు స్పందన



స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత

50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటరాదన్న హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా బీసీలకు అండగా ఉంటామన్న చంద్రబాబు

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఈరోజు కొట్టివేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదంటూ గతంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఈ సందర్భంగా సమర్థించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తం కోటా 50 శాతం మించకూడదన్న నిబంధనను హైకోర్టు గుర్తుచేయడం సమంజసమేనని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది.సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. న్యాయస్థానాల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, తమ కూటమి ప్రభుత్వం బీసీలకు పూర్తిస్థాయిలో రాజకీయంగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు పార్టీ తరఫున అధిక శాతం సీట్లు కేటాయించి, వారి రాజకీయ ప్రాధాన్యాన్ని కాపాడతామని స్పష్టం చేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారుబీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కడాన్ని వైసీపీ సహించలేకపోయిందని చంద్రబాబు ఆరోపించారు. అందుకే కోర్టులకు వెళ్లి, బీసీల రాజకీయ వాటాను అడ్డుకునేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీల కోటాను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలు సుమారు 16,800 పదవులు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు.

ఏపీలో స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..
వైసీపీ పిటిషన్ కొట్టివేత



ఏపీలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్

వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత

ఎస్ఐఆర్ పూర్తయ్యే వరకు వేచి ఉండాలన్న వాదనకు అంగీకరించని కోర్టు

పాత లేదా తాజా ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టీకరణ

వార్డుల పునర్విభజనతో ఎన్నికలు ఆలస్యం చేయొద్దని వ్యాఖ్య

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఓటర్ల జాబితా, వార్డుల పునర్విభజన అంశాలపై కీలక స్పష్టత ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠకు తెరపడినట్లయింది.ఓటర్ల జాబితాపై విచారణ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికలు నిర్వహించకూడదన్న వైసీపీ వాదనను ధర్మాసనం అంగీకరించలేదు. ఎస్ఐఆర్ తాజా జాబితా సిద్ధమైనా, పాత ఓటర్ల జాబితాతోనైనా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసినట్లు సమాచారం.వార్డుల పునర్విభజన అంశంపైనా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికిప్పుడు వార్డుల పునర్విభజన చేపట్టాలని కోరడం ఎన్నికలను ఆలస్యం చేసే ప్రయత్నమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అడ్డంకులు తొలగినట్లయింది.

రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

పారిశ్రామికవేత్తల్లో భరోసా నింపుతున్నామన్న నాదెండ్ల

పారిశ్రామిక ప్రగతితో యువతకు భారీగా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు కూడా దక్కవని వ్యాఖ్య

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్‌కు రూ. 20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా టీడీపీ–జనసేన కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూ, యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన స్పష్టం చేశారు.పారదర్శక విధానాలు, పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వాతావరణం సృష్టించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మనోహర్ వివరించారు. గత వైసీపీ పాలనలో నెలకొన్న అనిశ్చితిని తొలగించి, పారిశ్రామిక వర్గాల్లో మళ్లీ భరోసా నింపడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం వైసీపీ బెదిరింపు రాజకీయాలకు పాల్పడిందని మనోహర్ ఆరోపించారు. దీనివల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిని, ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో భయరహిత వాతావరణాన్ని నెలకొల్పిందని, శాంతిభద్రతలు, పౌర హక్కులకు అత్యంత ప్రాధాన్యత



ఇస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వైసీపీ రాజకీయ భవిష్యత్తుపై జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రస్తుతం ఆ పార్టీకి ఉన్న 11 అసెంబ్లీ స్థానాలు కూడా దక్కవని, వైసీపీ పతనం అనివార్యమని అన్నారు. ప్రజలు ఇప్పటికే గత పాలనను తిరస్కరించారని, సంక్షేమం, అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవపై బలమైన విశ్వాసంతో ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద పులి కలకలం..

నిడదవోలు నియోజకవర్గంలో పెద్దపులి సంచారంతో కలకలం

పంట పొలాల్లోకి వెళ్లేందుకు భయపడుతున్న రైతులు, కూలీలు

పులి కదలికలపై డ్రోన్లు, జీపీఎస్‌తో అటవీశాఖ నిఘా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పెయిన్ నుంచి మంత్రి దుర్గేశ్ సూచన

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో పెద్దపులి సంచారం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. వేలివెన్ను, కాల్దారి, పసలపూడి గ్రామాల పరిధిలోని పంట పొలాల్లో పులి తిరుగుతుండటంతో ప్రజలు, రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. పొలం పనులకు వెళ్లేందుకు రైతులు, వ్యవసాయ కూలీలు జంకుతున్నారు.ఈ విషయంపై మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు.

అమరావతిలో చెస్ అకాడమీ.. కోనేరు హంపికి మంత్రి లోకేశ్ హామీ



మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి

అమరావతిలో చెస్ అకాడమీ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి

హంపి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన మంత్రి

ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ

ఒలింపియాడ్ పతకాల విజేతగా నిలిచిన హంపిని అభినందించిన లోకేశ్

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అంతర్జాతీయ స్థాయి చెస్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రఖ్యాత చదరంగ క్రీడాకారిణి, గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి చేసిన విజ్ఞప్తి పట్ల రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారు. అకాడమీ స్థాపనకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేశ్‌తో కోనేరు హంపి, ఆమె తండ్రి అశోక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన హంపిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నీలో భారత మహిళల జట్టు కాంస్య పతకం సాధించడంలోనూ, వ్యక్తిగత విభాగంలో బోర్డు-1పై కాంస్యం గెలవడంలోనూ హంపి పోషించిన కీలక పాత్రను ఆయన ప్రశంసించారు.భవిష్యత్ తరం క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో అమరావతిలో ఒక ప్రత్యేక చెస్ అకాడమీని ఏర్పాటు చేయాలన్న తన ఆకాంక్షను హంపి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ బృహత్కార్యానికి ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అకాడమీ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో చదరంగ క్రీడకు మరింత ప్రోత్సాహం లభించనుంది.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు: ఎమ్మెల్యే గల్లా మాధవి

సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూనే బీసీలకు న్యాయం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వ్యాఖ్య

34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి ఎందుకు తగ్గించారో వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్

వైసీపీ హయాంలో బీసీ సంక్షేమ నిధులు రూ.70 వేల కోట్లు దారి మళ్లాయని ఆరోపణ


బీసీల రాజకీయ ఎదుగుదలకు వైసీపీ అడ్డుపడిందని విమర్శలు

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూనే, పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆమె తేల్చిచెప్పారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బీసీల రిజర్వేషన్ల అంశంపై వైసీపీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని తీవ్రంగా విమర్శించారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించిందని గల్లా మాధవి గుర్తుచేశారు. అయినప్పటికీ, తమ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి మొదటి నుంచి కట్టుబడి ఉందన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు బీసీలకు 20 శాతం రిజర్వేషన్లతో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తే, చంద్రబాబు దానిని 34 శాతానికి పెంచి వారి జీవితాల్లో సుస్థిరమైన మార్పు తీసుకొచ్చారని వివరించారు. ఈ లక్ష్యం సాధనలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆమె పునరుద్ఘాటించారు.ఈ అంశంపై వైసీపీ తీరును గల్లా మాధవి తీవ్రంగా తప్పుబట్టారు. “34 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకించిన వైసీపీ, వారి ఐదేళ్ల పాలనలో వాటిని 24 శాతానికి ఎందుకు పరిమితం చేసిందో బీసీలకు సమాధానం చెప్పాలి” అని ఆమె డిమాండ్ చేశారు. గతంలో కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ల కోసం జీవోలు జారీ చేస్తే, వైసీపీ నేతలు కుట్రపూరితంగా కోర్టుల్లో పిటిషన్లు వేయించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల బీసీలు సుమారు 16,800 రాజకీయ పదవులను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ పాలనలో బీసీ సంక్షేమానికి కేటాయించిన నిధుల్లో దాదాపు రూ.70 వేల కోట్లను దారి మళ్లించారని గల్లా మాధవి విమర్శించారు. కేవలం నామమాత్రపు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించలేదని, బీసీ మంత్రులను కేవలం ప్రభుత్వ కుంభకోణాలను సమర్థించుకోవడానికే వాడుకున్నారని ధ్వజమెత్తారు. కడప జిల్లాలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బీసీ నాయకత్వాన్ని అణచివేసిన చరిత్ర వారికి ఉందని, అలాంటి నేపథ్యం ఉన్నవారు

అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న
అమిత్ షా.. భద్రతా వలయంలో ఢిల్లీ!

సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు
జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు



న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది.పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు.భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద ఇప్పటికే ఉన్న జడ్ం భద్రతతో పాటు భారీగా భద్రతను పెంచారు.ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పుర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.

పుదుచ్చేరి ఉప ఎన్నిక ఫలితం..
రెండో స్థానానికి పరిమితమైన టీవీకే-కాంగ్రెస్



తట్టాంచావడి స్థానాన్ని నిలబెట్టుకున్న అధికార ఏఐఎన్ఆర్‌సీ
అశోక్ ఆనంద్‌కు 8,482 ఓట్ల మెజారిటీ
కాంగ్రెస్ అభ్యర్థికి 4,876 ఓట్లు, డీఎంకే అభ్యర్థికి 2,664 ఓట్లు
సీఎం రంగస్వామి రాజీనామాతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యం
ఏఐఎన్ఆర్‌సీకి బీజేపీ, అన్నాడీఎంకే మద్దతు, కాంగ్రెస్‌కు టీవీకే మద్దతు

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

పుదుచ్చేరిలో అధికార 'ఆల్ ఇండియా ఎన్.ఆర్. కాంగ్రెస్' (ఏఐఎన్ఆర్‌సీ) తట్టాంచావడి అసెంబ్లీ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థి అశోక్ ఆనంద్ 8,482 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి పార్టీకి ఈ గెలుపు రాజకీయంగా కీలకంగా మారింది.అశోక్ ఆనంద్‌కు 13,358 ఓట్లు పోలవగా, కాంగ్రెస్ అభ్యర్థి ఈ. వినయగం 4,876 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. డీఎంకే అభ్యర్థి కె.సేతు సెల్వం 2,664 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు.ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రంగస్వామి తట్టాంచావడి, మంగళం రెండు స్థానాల నుంచి గెలిచారు. అయితే, ఆయన మంగళం స్థానాన్ని అట్టిపెట్టుకుని తట్టాంచావడి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇప్పుడు ఈ స్థానాన్ని మళ్లీ తన పార్టీ ఖాతాలో వేసుకోవడంతో అక్కడ రంగస్వామి పార్టీ పట్టు కొనసాగినట్లయింది.అశోక్ ఆనంద్ గతంలోనూ ఎమ్మెల్యేగా పనిచేశారు. ఈ ఎన్నికలో ఆయనకు బీజేపీ, అన్నాడీఎంకే, లక్ష్య జననాయక కచ్చి మద్దతు లభించింది. కాంగ్రెస్ అభ్యర్థి వినయగానికి 'తమిళగ వెట్రి కళగం (టీవీకే)' మద్దతుగా నిలిచింది. దీంతో ఈ పోటీ ప్రధాన పార్టీలతో పాటు ఇతర రాజకీయ శక్తుల మద్దతు కూడిన పోరుగా మారింది.

లంచం కేసులో పినరయి విజయన్‌కు షాక్..
ఎఫ్ఐఆర్ నమోదుకు హైకోర్టు ఆదేశం

కుమార్తె వీణా, మాజీ మంత్రి రియాజ్‌పైనా కేసు నమోదు చేయాలని సూచన
సీఎంఆర్ఎల్ నుంచి రూ.2.78 కోట్ల చెల్లింపులపై ఆరోపణలు
ఎక్సాలోజిక్ సొల్యూషన్స్‌కు చెల్లింపులపై ఈడీ దర్యాప్తు
దుబాయ్ నిధుల బదిలీలకు సంబంధించిన నోట్లు స్వాధీనం చేసుకున్న ఈడీ
ఆరోపణలను ఖండించిన మహమ్మద్ రియాజ్



న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లంచం ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయనతో పాటు కుమార్తె వీణా టీ, ఆమె భర్త, మాజీ మంత్రి పీఏ మహమ్మద్ రియాజ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేరళం హైకోర్టు ఆదేశించింది. 'కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్' (సీఎంఆర్ఎల్) సంస్థకు సంబంధించిన ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ పరిణామం చోటుచేసుకుంది.జస్టిస్ ఏ.బదరుద్దీన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాది కేఎం షాజహాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఆరోపణలపై ప్రాథమిక విచారణతో సరిపెట్టకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరిన అభ్యర్థనను అంగీకరించింది.ఈడీ నివేదిక ప్రకారం.. కేరళంకు చెందిన సీఎంఆర్ఎల్ సంస్థ వీణా టీకి చెందిన ఎక్సాలోజిక్ సొల్యూషన్స్ కంపెనీకి రూ.2.78 కోట్లను చెల్లించింది. ఐటీ కన్సల్టెన్సీ సేవలకు చెల్లింపులుగా చూపించిన ఈ మొత్తాలు మోసపూరిత చెల్లింపులని ఈడీ ఆరోపించింది. జూన్‌లో తిరువనంతపురంలో వీణా నివసిస్తున్న అద్దె ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. అనంతరం ఆమెను ప్రశ్నించింది.ఆగస్టులో విడుదల చేసిన ప్రకటనలో, వీణాకు సంబంధించిన సోదాల సమయంలో దుబాయ్‌కు నిధుల బదిలీల వివరాలున్న కొన్ని చేతిరాత నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది.

భారత నిపుణులు
'వెట్టిచాకిరీ బానిసలా'?



భారత ఐటీ నిపుణులను 'వెట్టిచాకిరీ బానిసలు' అన్న అమెరికా జేడీ వాన్స్
8 ప్రముఖ ఐటీ కంపెనీల గ్రీన్ కార్డ్ ప్రక్రియను నిలిపివేసిన అమెరికా
జేడీ వాన్స్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం, అవమానకరం అన్న భారత విదేశాంగ శాఖ
భారత నిపుణులు అమెరికా అభివృద్ధిలో కీలక భాగస్వాములని స్పష్టీకరణ
ఈ నిర్ణయం ఇరు దేశాల ఉమ్మడి లక్ష్యాలకు విఘాతమని భారత్ వ్యాఖ్య

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

భారత ఐటీ నిపుణులను 'విదేశీ వెట్టిచాకిరీ బానిసలు' అంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలు అత్యంత అనుచితమని, భారతీయ నిపుణులను అవమానించేలా ఉన్నాయని పేర్కొంది. ఎనిమిది ప్రముఖ టెక్నాలజీ సంస్థలకు సంబంధించి పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రక్రియను అమెరికా నిలిపివేసిన నేపథ్యంలో ఈ వివాదం చెలరేగింది.అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో తక్కువ వేతనాలకు హెచ్-1బీ వీసాదారులను నియమించుకుంటున్నారన్న ఆరోపణలతో మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో సహా ఎనిమిది దిగ్గజ సంస్థలపై అమెరికా కార్మిక శాఖ ఈ చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ మాట్లాడిన జేడీ వాన్స్, కంపెనీలు స్థానిక అమెరికన్ల కంటే తక్కువ వేతనాలకు లభించే విదేశీ నిపుణులకే ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆయన భారతీయ నిపుణులను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.జేడీ వాన్స్ వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూ) తీవ్రంగా ఖండించింది. "ఇలాంటి పదజాలం వాడటం అనవసరం. ఇది బాధాకరమైన వలసవాద చరిత్రను గుర్తుచేస్తోంది. ఇది తీవ్రంగా అవమానపరిచే చర్య" అని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అమెరికాలో సేవలందిస్తున్న భారతీయ నిపుణులు అత్యంత విద్యావంతులని, మేధావులని, ఆ దేశ ఆర్థికాభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు వారు ఎంతో దోహదపడుతున్నారని భారత్ ఈ సందర్భంగా గుర్తుచేసింది.అంతేకాకుండా, లేబర్ సర్టిఫికేషన్ ప్రక్రియ నిలిపివేతకు, హెచ్-1బీ వీసాలకు నేరుగా సంబంధం లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రస్తుతం ఉన్న వీసాదారులపై తక్షణ ప్రభావం ఉండకపోయినప్పటికీ, ఆయా కంపెనీల్లో పనిచేసే వారి గ్రీన్ కార్డ్ దరఖాస్తులపై ప్రభావం పడే అవకాశం ఉందని వివరించింది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల రాకపోకలు ఇరు దేశాలకూ ప్రయోజనకరమని, అమెరికా తీసుకున్న ఇటువంటి చర్యలు ఉమ్మడి లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయని భారత్ పేర్కొంది. ప్రస్తుతం అమెరికాలో సుమారు 52 లక్షల మంది భారత సంతతి ప్రజలు ఉన్నట్లు అంచనా వేస్తూ, తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ వెల్లడించింది.

నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు.. యోగి సర్కారు కీలక నిర్ణయం!

పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం
మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి
విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ
తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని 'నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం'గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు.శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు.2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు.

మలబద్ధకంతో బాధపడుతున్నారా?.. ఈ 5 పండ్లు మీ డైట్‌లో చేర్చుకోండి!



మలబద్ధకం సమస్యకు సహజంగా సహాయపడే కొన్ని పండ్లు

కివి, బేరి, యాపిల్, డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి రోజూ తినడంతో మేలు

వీటిలోని ఫైబర్, ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయంటున్న నిపుణులు

పండ్లతో పాటు పుష్కలంగా నీరు తాగడం తప్పనిసరి అని సూచన

మనలో చాలా మంది ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్యల్లో మలబద్ధకం ఒకటి. తక్కువ ఫైబర్ ఉన్న ఆహారం తినడం, తగినంత నీరు తాగకపోవడం, ఒత్తిడి, జీవనశైలిలో మార్పులు వంటి అనేక కారణాల వల్ల ఈ సమస్య వస్తుంది. జీర్ణక్రియ నెమ్మదించి, పొట్టంతా బరువుగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల పండ్లను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి సహజంగానే బయటపడొచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మలబద్ధకాన్ని తగ్గించి, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచే ఐదు పండ్ల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

మలబద్ధకాన్ని సహజంగా తగ్గించే పండ్లు ఇవే:

1. కివి

కివి పండులో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఉండే 'యాక్టినిడిన్' అనే ప్రత్యేకమైన జీర్ణ ఎంజైమ్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గించి, జీర్ణవ్యవస్థ కదలికలను మెరుగుపరుస్తుంది. కివిలో ఉండే అధిక ఫైబర్ మలాన్ని మృదువుగా మార్చి, విసర్జన సులభంగా జరిగేలా చేస్తుంది.

2. బేరి (గ్రామతీం)

బేరి పండ్లలో 'సార్బిటాల్' అనే చక్కెర పదార్థం ఉంటుంది. ఇది మన ప్రేగులలో పూర్తిగా గ్రహించబడదు. దీనివల్ల ఇది ప్రేగులలోకి నీటిని ఆకర్షించి, మలవిసర్జనను ప్రేరేపిస్తుంది. బేరి పండు తొక్కలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. అందుకే, దాని పూర్తి ప్రయోజనాలను పొందాలంటే తొక్కతో పాటు తినడం మంచిది.

3. యాపిల్

యాపిల్ తొక్కలో 'పెక్టిన్' అనే కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలో మలం కదలిక వేగాన్ని పెంచుతుందని పలు అధ్యయనాల్లో రుజువైంది. అలాగే, యాపిల్ తొక్కలో కరగని ఫైబర్ కూడా ఉంటుంది. ఇది మలం పరిమాణాన్ని పెంచి, విసర్జన సాఫీగా జరిగేలా చూస్తుంది. కాబట్టి యాపిల్‌ను పచ్చిగా, తొక్కతో సహా తినడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.

4. డ్రాగన్ ఫ్రూట్

ఈ పండులో ఫైబర్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి రెండూ మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలు. అంతేకాకుండా, డ్రాగన్ ఫ్రూట్‌లో 'ఒలిగోశాకరైడ్స్' అనే పదార్థాలు ఉంటాయి. ఇవి 'ప్రీబయోటిక్స్'గా పనిచేసి, మన ప్రేగులలోని మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. ఫలితంగా జీర్ణక్రియ మెరుగై మలబద్ధకం సమస్య తగ్గుతుంది.

5. బొప్పాయి

బొప్పాయిలో 'పపైన్' అనే శక్తిమంతమైన జీర్ణ ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సమర్థవంతంగా విచ్ఛిన్నం చేస్తుంది. మలబద్ధకం వల్ల వచ్చే పొట్ట ఉబ్బరాన్ని కూడా ఇది తగ్గిస్తుంది. రోజూ సుమారు 100 నుంచి 200 గ్రాముల పండిన బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ కదలికలు మెరుగై, మలం మృదువుగా మారుతుంది.

మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడానికి, ఈ పండ్లను మీ రోజువారీ ఆహారంలో కలిపి తీసుకోవడం మంచిది. వీటితో పాటు రోజంతా పుష్కలంగా నీరు తాగడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

కిడ్నీలో రాళ్లు ఉన్నాయా? ఈ ఆహార పదార్థాలతో చాలా జాగ్రత్త!



ఆరోగ్యకరమైన కొన్ని ఆహారాలు కూడా కిడ్నీ స్టోన్స్ ముప్పును పెంచుతాయి

ఆక్సలేట్ అధికంగా ఉండే పదార్థాలే ఇందుకు ప్రధాన కారణం

రాగులు, జీడిపప్పు, టమాటాలు వంటివి పరిమితంగా తీసుకోవాలి

కిడ్నీలో రాళ్లు రాకుండా నీరు ఎక్కువగా తాగడం, ఉప్పు తగ్గించడం ముఖ్యం

ఏదైనా సమస్య ఉంటే వైద్యుల సూచనలు పాటించడం తప్పనిసరి

ఆరోగ్యంగా ఉండాలని మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలే మన కిడ్నీలకు ముప్పుగా పరిణమించే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీలో రాళ్ల (కాల్షియం ఆక్సలేట్ స్టోన్స్) సమస్యతో బాధపడేవారు కొన్ని పోషకాహారాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. వీటిలో ఆక్సలేట్ అధికంగా ఉండటమే ఇందుకు కారణం.

ఆక్సలేట్ అధికంగా ఉండే ఆహారాలివే..

మనలో చాలామంది ఆరోగ్యకరమని భావించే రాగులు, జీడిపప్పు, దానిమ్మ, డార్క్ చాక్లెట్, టమాటా (ముఖ్యంగా గింజలు), పొద్దుతిరుగుడు విత్తనాలు, వేరుశెనగలు, రాజగిరా (తోటకూర గింజల పిండి) వంటి వాటిలో ఆక్సలేట్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఈ పదార్థాలను తరచుగా, అధిక మోతాదులో తీసుకున్నప్పుడు మూత్రంలో ఆక్సలేట్ స్థాయిలు పెరిగి, అవి కాల్షియంతో కలిసి రాళ్లుగా మారే అవకాశం ఉంటుంది.

అధిక బరువుతో స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందా?

పురుషుల్లో స్పెర్మ్ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ఊబకాయం

టెస్టోస్టెరాన్‌ను తగ్గించి స్పెర్మ్ నాణ్యతను దెబ్బతీసే అధిక కొవ్వు

శరీర ఉష్ణోగ్రత పెరగడం కూడా సంతానోత్పత్తికి అవరోధంగా మారే అవకాశం

అధిక బరువు ఉన్న అందరిలోనూ వంధ్యత్వం రాకపోవచ్చంటున్న నిపుణులు

ఆధునిక జీవనశైలి కారణంగా చాలామంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అయితే, ఈ అధిక బరువు పురుషుల్లో సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపుతుందా? ఇది తప్పనిసరిగా వంధ్యత్వానికి దారితీస్తుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఊబకాయం పురుషుల పునరుత్పత్తి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందన్నది నిజమే అయినా, అది కచ్చితంగా వంధ్యత్వానికి కారణం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పూణేలోని రూబీ హాల్ క్లినిక్‌కు చెందిన ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ తేజస్ గుండేవార్ ఈ అంశంపై పలు కీలక విషయాలు వెల్లడించారు.

స్పెర్మ్ ఆరోగ్యంపై ప్రభావం ఎలా ఉంటుంది?

శరీరంలో కొవ్వు కణజాలం అధికంగా పేరుకుపోయినప్పుడు, అది పురుష హార్మోన్ అయిన టెస్టోస్టెరాన్‌ను ఈస్ట్రోజెన్‌గా మారుస్తుంది. దీనివల్ల టెస్టోస్టెరాన్ స్థాయిలు తగ్గి, స్పెర్మ్ ఉత్పత్తి మందగిస్తుంది. ఇది స్పెర్మ్ సాంద్రత, వాటి కదలిక (మోటిలిటీ), ఆకారం (మార్ఫాలజీ) వంటి వాటిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కొన్ని సందర్భాల్లో ఇది స్పెర్మ్ డీఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్‌కు కూడా కారణమవుతుందని డాక్టర్ తేజస్ వివరించారు.

సాధారణంగా వృషణాల్లో (టెస్టిస్) స్పెర్మ్ ఉత్పత్తికి శరీర సాధారణ ఉష్ణోగ్రత కంటే కొంచెం తక్కువ ఉష్ణోగ్రత అవసరం. అయితే, ఊబకాయం వల్ల పొట్ట, తొడల చుట్టూ కొవ్వు పెరగడం, శారీరక శ్రమ లేని జీవనశైలి కారణంగా స్క్రోటల్ ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ పెరిగిన వేడి స్పెర్మ్ ఉత్పత్తి ప్రక్రియను దెబ్బతీస్తుంది. ఇవే కాకుండా ఇన్సులిన్ రెసిస్టెన్స్, టైప్-2 డయాబెటిస్, అంగస్తంభన సమస్యలు (ఎరెక్టైల్ డిస్‌ఫంక్షన్) వంటివి కూడా సంతానోత్పత్తికి అడ్డంకులుగా మారవచ్చు.

వంధ్యత్వం తప్పనిసరి కాదు

అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న ప్రతి పురుషుడిలో వంధ్యత్వం వస్తుందని చెప్పలేమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సంతానోత్పత్తి అనేది వయసు, జన్యుపరమైన అంశాలు, జీవనశైలి, ఇతర ఆరోగ్య సమస్యల వంటి అనేక కారణాలపై ఆధారపడి ఉంటుంది. ఊబకాయం కేవలం ఒక ప్రమాద కారకం మాత్రమేనని గుర్తించాలి.



పరిష్కారం ఏమిటి?

ఈ సమస్యను అధిగమించడానికి జీవనశైలిలో మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన బరువును పాటించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం వంటివి తప్పనిసరి. అలాగే ధూమపానం, అధికంగా మద్యం తాగడానికి దూరంగా ఉండటం ద్వారా హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవచ్చు. ముఖ్యంగా, పిల్లల కోసం ప్లాన్ చేసుకునే ముందే పురుషులు తమ బరువును అదుపులో ఉంచుకోవడం వారి పునరుత్పత్తి సామర్థ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో సహాయపడుతుంది.

కంటి నిండా నిద్రపోయాక కూడా నీరసంగా ఉంటోందా? కారణం ఇదే కావొచ్చు!



రోజూ 8 గంటలు నిద్రపోయినా నీరసంగా అనిపిస్తోందా?

శక్తి ఉత్పత్తి, నరాల ఆరోగ్యానికి విటమిన్ బీ12 కీలకం

చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, మతిమరుపు వంటివి సాధారణ లక్షణాలు

శాకాహారులు, వృద్ధుల్లో ఈ లోపం ఎక్కువగా కనిపించే అవకాశం

రోజంతా చురుగ్గా పనిచేసి, రాత్రి వేళ ఎనిమిది గంటల పాటు హాయిగా నిద్రపోయినప్పటికీ, ఉదయం నిద్రలేవగానే నీరసంగా, అలసటగా అనిపిస్తోందా? చాలామందిని వేధిస్తున్న ఈ సమస్యకు విటమిన్-బీ12 లోపం ఒక ప్రధాన కారణం కావచ్చని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, నరాల పనితీరు, డీఎన్ఏ సంశ్లేషణలో విటమిన్ బీ-12 కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేసే ప్రక్రియలకు ఇది ఎంతో అవసరం. సాధారణంగా ఈ విటమిన్ లోపం నెమ్మదిగా మొదలవుతుంది, కాబట్టి లక్షణాలు తీవ్రమయ్యే వరకు దీనిని తరచూ గుర్తించలేరు.

ప్రధాన లక్షణాలు ఇవే:

నిరంతర అలసట, కాళ్లు-చేతుల్లో తిమ్మిర్లు లేదా స్పర్శ కోల్పోవడం, ఏకాగ్రత లోపించడం, మతిమరుపు, చర్మం పాలిపోవడం లేదా పసుపు రంగులోకి మారడం, తల తిరగడం, మానసిక స్థితిలో మార్పులు, నాలుక నునుపుగా మారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి దీని ప్రధాన లక్షణాలు.

ఎవరిలో ఎక్కువంటే:

ముఖ్యంగా సంపూర్ణ శాకాహారం (వేగన్) పాటించేవారు, కొన్ని రకాల జీర్ణ సంబంధిత వ్యాధులు (క్రోన్స్, సీలియాక్) ఉన్నవారు, మెట్‌ఫార్మిన్ వంటి మందులు వాడేవారు, వయసు పైబడిన వారిలో ఈ విటమిన్ లోపం అధికంగా కనిపిస్తుంది. సాల్మన్, ట్యూనా వంటి చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులు, ఫోర్టిఫైడ్ సెరియల్స్‌లో బీ12 సమృద్ధిగా లభిస్తుంది.సాధారణ రక్త పరీక్ష ద్వారా బీ12 లోపాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఆహారపు అలవాట్లలో మార్పులు లేదా వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్ల ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. అయితే, అలసటకు ఐరన్ లోపం, థైరాయిడ్ సమస్యలు వంటి ఇతర ఆరోగ్య కారణాలు కూడా ఉండవచ్చు. కాబట్టి, సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించడం ఉత్తమం. గమనిక: ఈ సమాచారం కేవలం ప్రాథమిక అవగాహన కోసం మాత్రమే, దీనిని వైద్య సలహాగా పరిగణించరాదు.

వైరల్ ఇన్ఫెక్షన్ల తర్వాత ఈ 5 లక్షణాలు కనిపిస్తే.. అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు!

సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్లు కూడా గుండె సమస్యలకు దారితీసే అవకాశం

ఛాతీ నొప్పి, ఆయాసం, వాపులు వంటివి కీలక హెచ్చరిక సంకేతాలు

శరీరంలో తీవ్రమైన ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్ గుండెపై దాడి చేస్తుందన్న నిపుణులు

ఫ్లూ కన్నా కోవిడ్ బాధితుల్లో గుండె జబ్బుల ముప్పు మూడు రెట్లు అధికం

ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణుల సూచన

సీజనల్ ఫ్లూ, కోవిడ్-19 లేదా ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు సోకినప్పుడు జ్వరం, ఒళ్లు నొప్పులు, నీరసం వంటి లక్షణాలు రావడం సర్వసాధారణం. విశ్రాంతి తీసుకుంటే కొద్ది రోజుల్లోనే కోలుకుంటామని చాలామంది భావిస్తారు. కానీ, కొన్ని సందర్భాల్లో వైరస్‌లు కేవలం శ్వాసకోశ వ్యవస్థకే పరిమితం కావు. వైరస్‌ను ఎదుర్కొనేందుకు శరీరం సృష్టించే తీవ్రమైన ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్ (వాపు ప్రక్రియ) ఒక్కోసారి గుండెపై దాడి చేసి, ప్రాణాంతక పరిస్థితులకు దారితీస్తుంది. ఈ మార్పును సకాలంలో గుర్తించడం చాలా ముఖ్యం.సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ గుండె సమస్యగా మారినప్పుడు కనిపించే కీలక హెచ్చరిక సంకేతాల గురించి వైద్య నిపుణులు కీలక విషయాలు వెల్లడించారు. "వైరస్‌లు ఎప్పుడూ శ్వాసకోశ వ్యవస్థ లేదా జీర్ణాశయానికే పరిమితం కావు. కొన్నిసార్లు శరీరం యొక్క తీవ్రమైన రోగనిరోధక ప్రతిస్పందన హృదయనాళ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది మయోకార్డైటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డైటిస్ (గుండె బయటి పొర వాపు) వంటి ప్రమాదకరమైన పరిస్థితులకు దారి తీస్తుంది" అని అన్నారు.



నిర్లక్ష్యం చేయకూడని 5 హెచ్చరిక సంకేతాలు

1. శరీర భంగిమను బట్టి మారే ఛాతీ నొప్పి: దగ్గినప్పుడు వచ్చే కండరాల నొప్పి వేరు, గుండె నొప్పి వేరు. ఛాతీలో బరువుగా నొక్కినట్లు లేదా పిండినట్లు అనిపిస్తే అది గుండె సంబంధిత నొప్పి కావచ్చు. "వెల్లకిలా పడుకున్నప్పుడు ఛాతీ నొప్పి పెరిగి, ముందుకు వంగినప్పుడు కొద్దిగా తగ్గితే, అది వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే పెరికార్డైటిస్‌కు స్పష్టమైన సంకేతం" అని వైద్య నిపుణులు తెలిపారు2. తీవ్రమైన ఆయాసం: జలుబు, బ్రాంకైటిస్ వంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు ఆయాసంగా ఉండటం సాధారణమే. కానీ, బాత్రూమ్‌కు నడవడం లేదా కూర్చున్న చోట కూడా శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుంటే, మీ గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేయలేకపోతోందని అర్థం. అర్ధరాత్రి హఠాత్తుగా ఊపిరాడక మెలకువ రావడం అత్యంత ప్రమాదకరమైన సంకేతం.3. వేగవంతమైన లేదా అస్థిరమైన హృదయ స్పందన: జ్వరం ఉన్నప్పుడు శరీర జీవక్రియ పెరిగి గుండె వేగంగా కొట్టుకోవడం సహజం. కానీ, జ్వరం తగ్గిన తర్వాత కూడా గుండె దడదడలాడుతున్నా, వేగంగా కొట్టుకుంటున్నా అది అరిథ్మియా (అస్థిర హృదయ స్పందన)కు సంకేతం కావచ్చు.

ఆ విమర్శలు పట్టించుకుంటే భయంతో ఆగిపోయేదాన్ని: కత్రినా

బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ సోషల్ మీడియా ట్రోలింగ్, బాడీ షేమింగ్‌పై ఘాటుగా స్పందించారు. ఆన్‌లైన్‌లో వచ్చే ప్రతికూల వ్యాఖ్యలకు భయపడితే జీవితంలో ముందుకు సాగలేమని ఆమె అన్నారు. లండన్‌లో తన సౌందర్య ఉత్పత్తుల బ్రాండ్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.తన కుమారుడి జననం తర్వాత ఇటీవల కత్రినా తొలిసారిగా బయట కనిపించినప్పుడు, సోషల్ మీడియాలో ఆమె శరీరాకృతిపై కొందరు నెగటివ్ కామెంట్లు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె స్పందించారు. "సోషల్ మీడియాలో వచ్చే మాటలు మన ఆత్మవిశ్వాసంపై ప్రభావం చూపకుండా చూసుకోవాలి. ప్రతి ఒక్కరి కామెంట్లను పట్టించుకుంటూ పోతే, మనకోసం మనం నిర్ణయాలు తీసుకోలేం. ప్రతి విమర్శకు నేను స్పందించి ఉంటే, భయంతో అక్కడే స్తంభించిపోయేదాన్ని" అని కత్రినా వివరించారు.



రజినీకాంత్ 'జైలర్ 2' టిక్కెట్ రేట్ల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి

సూపర్ స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'జైలర్ 2' టికెట్ ధరలను పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. దసరా పండుగ కానుకగా అక్టోబరు 15న ఈ చిత్రం విడుదలవుతున్న నేపథ్యంలో, తొలి వారం రోజుల పాటు పెంచిన ధరలు అమల్లో ఉంటాయని పేర్కొంటూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ ధరపై గరిష్ఠంగా రూ. 50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌లలో రూ. 75 (జీఎస్టీతో కలిపి) అదనంగా వసూలు చేసుకునే వెసులుబాటు కల్పించారు.



ఇక గ్లామర్ బొమ్మను కాను!



బాలీవుడ్ స్టార్ బ్యూటీ దిశా పటానీ హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టి దశాబ్దం పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తన కెరీర్ తదుపరి దశలో కేవలం ఒకే రకమైన ఇమేజ్ లేదా గ్లామర్ పాత్రలకే పరిమితం కాకూడదని, నటనకు ప్రాధాన్యమున్న విభిన్న పాత్రలను ఎంచుకుంటానని స్పష్టం చేసింది."పరిశ్రమలో నాకున్న గ్లామర్ బొమ్మ అనే ముద్రను దాటి, నటనకు ఆస్కారమున్న క్యారెక్టర్ ఓరియెంటెడ్ సినిమాల్లో భాగం కావాలనుకుంటున్నా. శారీరక ఆకృతి లేదా గ్లామర్‌కు ప్రాధాన్యత లేని, కథను ముందుకు నడిపించే సవాలుతో కూడిన పాత్రలు చేయడమే నా తదుపరి లక్ష్యం. ఒక నిర్దిష్టమైన పాత్ర లేదా ఇమేజ్‌తో గుర్తింపు పొందాలని అనుకోవడం లేదు. భవిష్యత్తులో సైకలాజి కల్ డ్రామాలు, క్యారెక్టర్ డ్రివెన్ థ్రిల్లర్లు, విభిన్నమైన యాక్షన్ చిత్రాలలో నటించాలని ఆశపడుతున్నా" అని తెలిపింది.


78వ సినిమా టైటిల్ సిద్ధం!



రవితేజ కథానాయకుడిగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ()ఓ క్రేజీ చిత్రం రానుంది. ఈ ప్రాజెక్టును మేకర్స్ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. రవితేజ కెరీర్‌లో 78వ సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి తాత్కాలికంగా 'ఆర్‌టీ78' అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఈ ప్రాజెక్టును ది బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై లక్ష్మణ్, శ్రీని రావు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా సాగుతుండగా, శుక్రవారం ఈ మూవీటీమ్ ఓ అప్‌డేట్ పంచుకుంది.సాధారణంగా పోస్టర్లు, గ్లింప్స్ కాకుండా, ఒక 'టైటిల్ డాక్యుమెంటరీ' ద్వారా సినిమా పేరును అక్టోబర్ 11న విడుదల చేయనున్నారు. చిత్రబృందం విడుదల చేసిన నోట్లో కూడా 'ఒకడు హారర్ సినిమా అంటాడు..

'మయూఖ' మూవీ రివ్యూ


కొత్త కథలతో అలరించే స్క్రీన్‌ప్లేతో సినిమాలు వస్తే తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తుంటారు. ఇందులో ముఖ్యంగా మర్డర్ మిస్టరీ, సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలకు ఎక్కువగా ప్రేక్షకాదరణ ఉంటుంది. ఈ జాబితాలోనే ఈ కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకున్న చిత్రమే 'మయూఖ' పాయల్ చెంగప్ప టైటిల్ రోల్‌లో నటించిన ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదలైంది. మర్డర్ మిస్టరీ, సైకలాజికల్ ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రేక్షకులను అలరించే అంశాలున్నాయా? 'మయూఖ' ప్రేక్షకులను థ్రిల్లని పంచిందా? లేదా సమీక్షలో తెలుసుకుందాం. మయూఖ (పాయల్ చెంగప్ప) ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగిని. రాత్రి వేళల్లో తన అపార్ట్‌మెంట్‌లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తనను వెంబడిస్తున్నట్లు, భయపెడుతున్నట్లు అనిపించడంతో.. పోలీసులను ఆశ్రయిస్తుంది. పోలీసులు ఆమెది భయంతో కూడిన భ్రమ అని కొట్టిపారేయడంతో



చేసేది లేక ఆమె ప్రాణభయంతో మరో అపార్ట్‌మెంట్‌కు మారుతుంది. ఈ సమయంలోనే నగరంలో ఒక సైకో కిల్లర్ మహిళలను లక్ష్యంగా చేసుకుని చేసి కిడ్నాప్ చేయడంతో పాటు వారి శరీర భాగాలను అతి కిరాతకంగా నరికి చంపి ఓ ప్లాస్టిక్ కవర్‌లో బయట పారేస్తుంటాడు. అనుకోకుండా మయూఖ ఓ హత్య కేసులో ఇరుక్కుంటుంది? మరి నగరంలో జరుగుతున్న ఈ వరుస హత్యలకు, మయూఖకు ఉన్న సంబంధం ఏమిటి? తనను వెంటాడుతున్న వ్యక్తి, ఈ సైకో కిల్లర్ ఒక్కరేనా? ఈ క్రైమ్ మిస్టరీని పోలీసులు ఎలా ఛేదించారు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.దర్శకుడు ఓ విభిన్నమైక కాన్సెప్ట్ చుట్టు ఈ మర్డర్ మిస్టరీ సైకలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంతో స్క్రీన్‌ప్లేను అల్లుకున్నాడు. ఇప్పటి వరకు తెలుగులో ఎన్నో సైకో కిల్లర్ నేపథ్య కథలు వచ్చినప్పటికి ఎందులో రాని ఓ కొత్త పాయింట్‌ను దర్శకుడు శ్రీతేజ్ ఈ చిత్రంలో డీల్ చేశాడు.

'హనుమాన్ అంశ్' - మూవీ రివ్యూ!

ఎలాంటి స్టార్స్ లేకుండా .. భారీ యాక్షన్ సీక్వెన్స్ లు .. సాంగ్స్ లేకుండా ఒక సినిమా వందల కోట్లను రాబట్టడం అంత తేలికైన విషయమేమీ కాదు. 200 కోట్లు ఖర్చు చేస్తే 400 కోట్లు రాబట్టడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ ఒక సినిమా కేవలం 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తే అది 425 కోట్లకి పైగా వసూళ్లను సాధించడం విశేషంగానే చెప్పుకోవాలి. అలాంటి ఒక అరుదైన రికార్డును సొంతం చేసుకున్న సినిమానే 'హనుమాన్ అంశ్'. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు 'నీమ్ కరోలీ బాబా' జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమా, ఆగస్టు 7వ తేదీన విడుదలైంది. ఈ రోజున తెలుగులోను థియేటర్లకు వచ్చింది.లక్ష్మీ నారాయణ శర్మ (శోభినవ్ సత్య) చిన్నతనంలోనే తల్లిని కోల్పోతాడు. తండ్రి మరో వివాహం చేసుకోవడాన్ని అతను జీర్ణించుకోలేకపోతాడు. తన వయసు పిల్లలతో ఆడుకోకుండా ధ్యానంలోనే ఎక్కువ సమయాన్ని గడుపుతూ ఉండేవాడు. ఆధ్యాత్మిక జీవితం పట్ల ఆయనకి గల ఆసక్తి, ఆ ఊరును



.. ఆ ఇంటిని వదిలి వెళ్లేలా చేస్తుంది. తన ఇష్టదైవమైన శ్రీరాముడిని దర్శించాలంటే ముందుగా హనుమను ఆరాధించాలనే మాట ఆయనలో నాటుకుపోతుంది. అప్పటి నుంచి ఆయన హనుమను ఆరాధిస్తూ ఉంటాడు. అనేక క్షేత్రాలలో పర్యటిస్తూ .. ఆధ్యాత్మిక పరంగా ఎంతోమందిని ప్రభావితం చేస్తూ లక్ష్మీనారాయణ శర్మ ముందుకు వెళుతూ ఉంటాడు. చిన్నప్పటి నుంచే పశువులు .. పక్షుల భాషలు అర్థం చేసుకుంటూ ఆయన మహిమలు చేస్తూ వెళ్లిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పక్షులు పట్టే ఒక వేటగాడు ముందుగా ఆయనలోని దైవత్వాన్ని గుర్తిస్తాడు. అప్పటి నుంచి ప్రధానమైన శిష్యుడిగా .. అనుచరుడిగా అతను పక్కనే ఉంటూ ఉంటాడు. గుహలో అనేక సర్పాల మధ్య ధ్యానం చేసుకుంటున్న బాబాను అతను చూడటం వల్లనే తొలిసారిగా బాబాను గురించి ఎక్కువమందికి తెలుస్తుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.